క్లుప్తంగా

పీఎల్‌ఐ మేళాను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ : ఈనెల 16, 17 తేదీల్లో నిర్వహించే మెగా పీఎల్‌ఐ, ఆర్‌పీఎల్‌ఐ మేళాలను విజయవంతం చేయాలని అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్ దోమకుండ సుధాకర్ శుక్రవారం తెలిపారు. గ్రామీణప్రాంత ప్రజలకు తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్‌ను అందించేందుకుగాను గ్రామీణ తపాల జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. అదేవిధంగా గతంలో ఉద్యోగులుకు మాత్రమే అవకాశం కల్పించే పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకాన్ని మరింత విస్తృత పరిచేందుకుగాను ఏదైన డిగ్రీ కలిగిన యువతీయువకులకు పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ అందించడం జరుగుతుందన్నారు

మీ సేవ కేంద్రం సీజ్

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న మీ సేవ కేంద్రాన్ని జిల్లా మేనేజర్ కత్తుల గౌతమ్ శుక్రవారం తనిఖీ చేసి సీజ్ చేశారు. వివరాల్లోకి వెళ్లితే అనుమతులు లేకుండానే మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం పక్కన ఉన్న ధరణి సేవా కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. శుక్రవారం సెంటర్‌ను మీ సేవా జిల్లా మేనేజర్ ప్రాథమికంగా తనిఖీ చేయడంతో నాన్ లోకల్ కేంద్రంగా గుర్తించారు. మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి మంజూరైన మీ సేవా కేంద్రాన్ని ఇక్కడ నిబంధనలకు విరుద్దంగా వేరే ఆపరేటర్ లాగిన్‌తో నిర్వహిస్తున్నాడని తనిఖీల్లో వెల్లడైనట్లు తెలిపారు. దీనిని బ్లాక్ చేసి అక్కడ ఉన్న మీసేవ కేంద్రానికి సంబంధించిన పత్రాలను స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. స్థానిక ఆర్‌ఐ నాగరాజు ఆధ్వర్యంలో మంచనామ నిర్వహించి నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపనున్నట్లు తెలిపారు.

క్రీడా పోటీలు ప్రారంభం


కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

మిర్యాలగూడ : సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ పోటీలను జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తుందని, క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యాదమ్మశ్రీనివాస్, ఉపసర్పంచ్ సుధాకర్, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, నాయకులు వీరేశం, ఎల్లయ్య, అంజయ్య, శ్రీను, రవి, వెంకన్న, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి


నిరసన తెలుపుతున్న నాయకులు

దేవరకొండ : నిజామాబాద్ జిల్లా కోటగిరిలో దళిత ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై దాడి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం దేవరకొండ పట్టణంలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట బహుజన సంఘాల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బహుజన వాది డాక్టర్ ఏకుల రాజారావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. . ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు లింగంపల్లి మధు, కంబాలపల్లి వెంకటయ్య, ఎర్ర ఆంజనేయులు, ముదిగొండ ఎల్లేశ్, రవీంద్ర నాయ్, వినయ్, ముత్యాలు, కొంఢ్రపల్లి, రమేశ్, శ్రీనివాస్, రమేశ్, చారి పాల్గొన్నారు.

అయ్యప్పమాలధారులకు పులిహోర ప్యాకెట్ల పంపిణీ


పులిహోర ప్యాకెట్లు అందజేస్తున్న మాలధారులు

మిర్యాలగూడ అర్బన్ : బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం శబరి వెళ్తున్న 500మంది అయ్యప్పస్వాములకు పులిహోర, దద్దోజనం ప్యాకెట్లను ఆశ్రమ గురుస్వాములు అందజేశారు. ఈ సందర్భంగా గురుస్వామి దేశిడిశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శబరిమల వెళ్లినప్పుడల్లా స్వాములకు అన్నదానం చేయడం జరుగుతుందని, మార్గమధ్యలో స్వాములు ఇబ్బందులు పడకూడదని బీఎల్ఆర్ పులిహోర ప్యాకెట్లను అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు జానికిరామ్‌రెడ్డి, కిశోర్‌రెడ్డి, శ్రీనివాస్, అనంతసాయి, యాదిరెడ్డి, శ్రీనివాసరావు, రంగారావు, సైదులు, అంజి, కిరణ్‌కుమార్‌రెడ్డి, సురేష్, దుర్గ, నరేష్ పాల్గొన్నారు.

ముగ్గులు సంప్రదాయానికి ప్రతీక


నాగార్జునసాగర్ : సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో భోగి మంటలు


దేవరకొండ : విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న కవిత

దేవరకొండ : ముగ్గులు తెలుగువారి సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక అని బిజేపీ రాష్ట్ర నాయకురాలు, సినీ నటి కవిత అన్నారు. శుక్రవారం దేవరకొండలో ఆ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, సరిత, నర్సింహ, ఏటి కృష్ణ, కాశమ్మ, పద్మ, పులిజాల లక్ష్మీ, గుండాల అంజయ్య, కాసుల శంకర్, అర్థం రమేష్, వలసాని వెంకన్న, జల్లా భాస్కర్, చండీశ్వర్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో సంక్రాంతి వేడుకలు

నాగార్జునసాగర్ : హిల్‌కాలనీలోని సెయింట్‌జోసెఫ్ పాఠశాలలో విద్యార్థులు సంక్రాంతి పండుగ సంబరాలు జరిపారు. బాలికలు సంప్రదాయమైన దుస్తులు ధరించగా బాలురు గంగిరెద్దులు, హరిదాసుల వేషధారణతో పండుగ వాతావరణం తీసుకొచ్చారు. భోగిమంటలు వేసి వాటి చుట్టు ప్రదక్షిణలు చేశారు.


గంగిరెద్దులు, హరిదాసుల వేషధారణలో విద్యార్థులు

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే నల్ల మోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని చింతపల్లి గ్రామంలో రూ.12.60లక్షలతో నిర్మించిన వైకుంఠధామాన్ని రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రకృతివనం కార్యక్రమంలో భాగంగా ప్రతీ గ్రామంలో ఎకరం స్థలాన్ని గుర్తించి పూలు, పండ్ల మొక్కలను పెంచుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, సర్పంచ్‌లు బాణావత్ లలితసక్రునాయక్, రవీందర్‌నాయక్, ఎంపీటీసీ ధీరావత్ లక్ష్మీ తులసీరామ్, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మీ, రాంరెడ్డి, నాయకులు పల్లపు వెంకటరాములు, బొడ్డు నంద కిశోర్ యాదవ్ పాల్గొన్నారు.

దామరచర్లలో..

దామరచర్ల మండలంలోని గాంధీనగర్, శాంతినగర్, గణేష్‌పహాడ్ గ్రామాల్లో రూ.60లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపనతోపాటు మండల పరిధిలోని 18 గ్రామాలకు ఎస్‌డీఎఫ్ గ్రాంట్, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్ల ద్వారా గ్రామానికి రూ.20లక్షల చొప్పున మొత్తం రూ.3.60కోట్ల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. అలాగే దామరచర్ల మండలంలోని బండావత్ తండాలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ జెండా ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జిల్లా రైతుబంధు సమితి సభ్యులు వీరకోటిరెడ్డి, జెడ్పీటీసీ లలితహాతీరాం, ఎంపీపీ నందినిరవితేజ, నాయకులు యూసుఫ్, పెదకోటిరెడ్డి, సైదులు, మేగ్యానాయక్, నాగుల్‌మీరా, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు సర్పంచ్ లింగమ్మ సేవానాయక్, నాయకులు యూసుఫ్, రమణనాయక్, జగదీష్, మహేష్ పాల్గొన్నారు.


చింతపల్లిలో వైకుంఠధామాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

క్రీడలతో మానసికోల్లాసం

చందంపేట : క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. చందంపేట మండలంలోని గన్నెర్లపల్లి గేట్ వద్ద నిర్వహించిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు రమావత్ లాలునాయక్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు శుక్రవారం ఎమ్మెల్యే ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుందన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, రమావత్ మోహన్‌కృష్ణ, లక్ష్మిపతి రాథోడ్, బొడ్డుపల్లి కృష్ణ, దేవా, కుమార్, సభావత్ శోభన్, రమేశ్, మహమ్మద్ అఫ్రోజ్, విజయ్, వెంకట్, మురళీ పాల్గొన్నారు.


చందంపేట : ట్రోఫీని అందజేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

ఆర్‌యూపీపీ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

దేవరకొండ : రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్రం(ఆర్‌యూపీపీ టీఎస్) నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి మధు, ఉపాధ్యాయ సంఘం నాయకులు కొండయ్య, సునీల్, ఆంజనేయులు,వెంకట్, సత్యనారాయణ, మోహన్, గణేష్, విష్ణునారాయణ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

దేవరకొండ : సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాలకు చెందిన 77మందికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ్మా,జెడ్పీటిసి మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, మల్లారెడ్డి, రహత్‌అలీ, శ్రీశైలంగౌడ్, శ్రీను, కృష్ణ ఉన్నారు.

అర్హులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు అందించాలని వినతి

మిర్యాలగూడ : వేములపల్లి మండలంలోని పేదలను గుర్తించి వారందరికి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు అందించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు , మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం వేములపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. పేదలకు ఇళ్లు లేలక అద్దె ఇళ్లలో ఉంటూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో ఇళ్ల స్థలాలు కేటాయించినప్పటికీ ప్లాట్లు చేయకుండా ఆపడంతో ఆ స్థలాలను ప్రభుత్వం ఇతర అవసరాల కోసం తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో పట్టాలు తీసుకున్న పేదలు ఇప్పుడు నష్టపోతున్నారన్నారు. వెంటనే పట్టాల ప్రకారంగా ఇళ్ల స్థలాలను కేటాయించి డబుల్ బెడ్ రూం ఇళ్లను కట్టించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనట్లయితే పేదల తరుపు భవిష్యత్‌లో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఎం మండల కార్యదర్శులు పాదూరి శశిధర్‌రెడ్డి, శ్రీనివాస్, వైస్ ఎంపీపీ గోవర్ధని, ఎంపీటీసీ చల్లబొట్ల చైతన్య, నాయకులు రవినాయక్, సైదులు, రమేష్, భిక్షం, వెంకటయ్య, సైదులు, గోపి, బ్రహ్మచారి పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న జూలకంటి రంగారెడ్డి

గిరిజన రిజర్వేషన్ల పెంపును అడ్డుకునేందుకు కుట్ర

మిర్యాలగూడ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం గిరిజన జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు 6నుంచి 10శాతం పెంచగా కొన్ని వర్గాలు అడ్డుకుని తగ్గించే కుట్ర చేస్తున్నారని ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వజ్రగిరి అంజయ్య, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోతు దశరథనాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గిరిజనులలోని అన్ని కులాలు ఐక్యంగా ఉండి రిజర్వేషన్లు అమలు జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్‌నాయక్, లింగానాయక్ తదితరులున్నారు.

నేడు హాలియాలో ముగ్గుల పోటీలు

హాలియా : మున్సిపాలిటీ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు రంగవల్లిక పోటీలను నిర్వహిస్తున్నట్లు హాలియా మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, పట్టణ ఓబీసీ అధ్యక్షుడు కుకుడాల ఆంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగ వేడుకల సందర్భంగా హాలియా పట్టణంలోని ఆకాంక్ష హైస్కూల్లో (అంగడిబజార్) మహిళలకు రంగవల్లిక పోటీలను నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి కింద 2గ్రాముల గోల్డ్ కాయిన్‌తో పాటు చీర, ద్వితీయ బహుమతి కింద ఒక గ్రాము గోల్డ్ కాయిన్‌తో పాటు చీర, తృతీయ బహుమతిగా కింద రూ. 4,116ల విలువగల పట్టుచీర, చతుర్థ బహుమతి కింద రూ.3,116ల విలువగల పట్టుచీర, ఐదవ బహుమతి కింద రూ. 2116ల విలువ గల పట్టుచీరను అందజేయనున్నట్లు తెలిపారు. ముగ్గుల పోటీల్లో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సతీమణి కుందూరు సుమతి జానారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం 9885780235, 9948148437 నెంబర్‌లను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

యువత సన్మార్గంలో నడవాలి


దేవరకొండ : మాల్ వెంకటేశ్వరనగర్‌లో రక్తదాన శిబిరంలో పాల్గొన్న డీఎస్పీ

దేవరకొండ : జాతీయయువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన జట్లకు శుక్రవారం డీఎస్పీ నాగేశ్వర్‌రావు బహుమతులు అందజేశారు. ఈ టోర్నీలో డివిజన్‌లో ఉన్న పోలీస్ సర్కిల్ టీమ్‌లు పాల్గొనగా కొండమల్లేపల్లి సర్కిల్ జట్టు విజేతగా, దేవరకొండ సర్కిల్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఈ కార్యక్రమంలో సీఐలు శ్రీనివాస్, రవీందర్, పరశురాం, ఎస్ఐలు వీరబాబు, యాదయ్య, నారాయణరెడ్డిల, సైదబాబు, నాగరాజు, సతీష్,రమేష్, ఉమామహేశ్వర్, ఎస్‌వీటీ, శివప్రసాద్, పాపిరెడ్డి, పోల్య, సురేశ్ పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీఎస్పీ

చింతపల్లి : జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పెడదోవ పట్టకుండా సన్మార్గంలో నడవాలన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో తమవంతు పాత్ర పోషించాలన్నారు. దేశ సేవలో, గ్రామాల అభివృద్ధిలో యువత పాత్ర కీలకమన్నారు. యువతపైనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉంటుందన్నారు. పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెంచేందుకు ఇప్పటికే ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో పాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాంపల్లి సీఐ విఠల్‌రెడ్డి, ఎస్ఐ రమేష్, పాల్గొన్నారు.

కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వం



దీక్షకు మద్దతు తెలుపుతున్న నర్సిరెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : మిషన భగీరథ కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనాలు చెల్లించకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తూ నిర్లక్ష్యం చేస్తుందని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. శుక్రవారం మిషన్ భగీరథ కార్మికులు చేస్తున్న సమ్మెకు ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మద్దతు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడారు. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి సోమయ్య, నాయకులు సైదులు, కార్మికులు వెంకన్న, రాజు, నగేష్, కిషన్, బాలునాయక్, నాగరాజు, కోటేష్ ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

దేవరకొండ : చింతపల్లి మండలం కుర్మేడు గ్రామానికి చెందిన గోరంటి నరేశ్ దంపతులకు జన్మించిన శిశువు వారం తర్వాత ఊపిరితిత్తులు, మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. దీంతో శిశువును హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి వైద్యం అందిస్తున్నారు. అయితే వైద్యానికి దాతల ఆర్థిక సాయం కోరుతున్న క్రమంలో శుక్రవారం ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సోషల్ సర్వీస్ సభ్యులు ఆస్పత్రిలో శిశువు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయంగా రూ.13,250 అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పందిరి వెంకన్న, జ్యోతి, కేతనాథ్‌స్వామి, శేరుపల్లి కల్యాణి, సముద్రాల వెంకన్న, కొమ్మినేని ఆంజనేయులు, ఆలంపల్లి పద్మ, సముద్రాల సింహం, రేణుక, దాచేపల్లి రమేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్డీఓ అభినందన


విద్యార్థులను అభినిందిస్తున్న ఆర్డీఓ చెన్నయ్య

మిర్యాలగూడ అర్బన్ : డిసెంబర్ 5నుంచి 8వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించే ఆల్ కేటగిరీస్ నేషన్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆర్డీఓ చెన్నయ్య శుక్రవారం తన కార్యాలయంలో అభినందించారు. గుణకర్, లావణ్య, అనన్య, సౌమ్య, యోగిత లు గోల్డ్ మెడల్స్ సాధించగా అఖిల్, నిక్సిత్, ప్రదీప్, సోఫియాన్ లు సిల్వర్ పతకాలను సాధించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ విద్యాలు చదువులోనే కాకుండా వారికి నచ్చిన ఆటల్లోనూ ప్రతిభ కనబర్చడం హర్షనీయమన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో వన్‌టౌన్ సీఐ రాఘవేందర్, బాక్సింగ్ కోచ్ ఈ.రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'లో కౌన్సిలర్లు పాల్గొనాలి

మిర్యాలగూడ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో కౌన్సిలర్లు విధిగా పాల్గొనాలని మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18న పట్టణంలోని ప్రకాశ్‌నగర్ కమ్యూనిటీ హాల్, బాపూజీనగర్ వడ్డెర గూడంలో కమ్యూనిటీ హాల్, బంగారుగడ్డ కమ్యూనిటీ హాల్, షాబునగర్ లోని రైతువేదికలో నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ పాల్గొంటారని తెలిపారు. వైస్ చైర్మన్ కుర్ర విష్ణుతో పాటు ఆయా వార్డు కౌన్సిలర్లు పాల్గొని కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గతంలో మాదిరిగానే నియామకాలు చేపట్టాలి

మిర్యాలగూడ : గతంలో చేపట్టిన విధంగానే రాష్ట్ర ప్రభుత్వం పోలీసు నియామకాలను చేపట్టాలని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీఎల్ఆర్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆర్డీఓ చెన్నయ్యకు వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. గతంలో ఐదు ఈవెంట్లకు గాను మూడు ఈవెంట్లలో అర్హత సాధిస్తే ఫైనల్ పరీక్షకు అర్హత ఇచ్చేవాళ్లని కాని ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా కఠిన నిబంధనలను పెట్టి పోలీసు నియామకాలను చేపడుతుందన్నారు. దీంతో 20 మంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి గతంలో చేపట్టిన విధంగానే ప్రస్తుతం కూడా పోలీసు నియామకాలను చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, జిల్లా ఎంపీటీసీల ఫోరం జనరల్ సెక్రటరీ బెజ్జం సాయి, నాగునాయక్, కౌన్సిలర్లు జాని, సైదులు, నాగయ్య, ఎండీ.గౌస్, సికిందర్, ఇమ్రాన్, పాతూరి శరత్, కోటేష్‌నాయక్ పాల్గొన్నారు.


ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆశ వర్కర్లకు అదనపు పారితోషికం అందించాలి

మిర్యాలగూడ : ప్రభుత్వం ఈనెల 18 నుంచి వంద రోజుల వరకు చేపట్టే కంటి వెలుగు కార్యక్రమంలో విధులు నిర్వర్తించే ఆశ వర్కర్లకు పారితోషికం అందించాలని సీఐటీయూ దామరచర్ల మండల కన్వీనర్ బైరం దయానంద్ అన్నారు. శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలో మండల వైద్యాధికారికి ఆయన ఆశ వర్కర్లతో కలిసి వినతిపత్రం అందచేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు సిలువమ్మ, నీలమ్మ, పద్మ, సావిత్రమ్మ, అచ్చాలు తదితరులు పాల్గొన్నారు.

హాలియా : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ఆశలతో ఉచిత సేవలు కాకుండా అదనపు వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశవర్కర్లకు అదనపు వేతనం చెల్లించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం హాలియా ప్రాథమిక డాక్టర్ బిర్లా బోస్‌కి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు అంజమ్మ, పార్వతి, ధనమ్మ, నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.


దామరచర్ల వైద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఆశ వర్కర్లు

గౌడ సంఘం ఆధ్వర్యంలో నిరసన

చింతపల్లి : బ్రాహ్మణ సంఘాలు నీరా కేంద్రంపై వేధామృతం అనే పదం వాడకూడదని పేర్కొనటాన్ని తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని కుర్మేడు వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కొన్ని బ్రాహ్మణ సంఘాలు తప్పుడు మాటలతో గీత వృత్తిదారులను అవమానపర్చడం సమంజసం కాదన్నారు. వెంటనే ఆ మాటను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటయ్యగౌడ్, జంగయ్యగౌడ్, రవి, తదితరులు పాల్గొన్నారు.


కుర్మేడ్ వద్ద నిరసన తెలుపుతున్న గౌడ సంఘం నాయకులు

హాలియాలో జిగేల్.. జిగేల్


హాలియాలో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన రూప్ లైట్లు

హాలియా : హాలియా పట్టణంలో జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా సెంట్రల్ లైటింగ్ స్తంభాలకు అదనంగా ఎమ్మెల్యే నిధులు రూ. 10లక్షల తో ఏర్పాటు చేసిన బ్యూటిఫికేషన్ రూప్ లైట్లను శుక్రవారం రాత్రి నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ ప్రాంభించారు. సంక్రాంతి పండగ సందర్భంగా పట్టణంలోని జాతీయ రహదారికి మధ్యలో ఏర్పాటు చేసిన సెంట్రల్ విద్యుత్ లైట్ల కాంతులతో పట్టణం నూతన శోభను సంతరించుకుంది. రోడ్డు మధ్యలో విద్యుద్దీకరణ అలంకరణతో ఏర్పాటు చేసిన లైట్లు రహదారి గుండా వెళ్లే ప్రయాణికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.


లైట్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

క్యాలెండర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ : అఖిల భారత యాదవ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం స్థానిక యాదవ సంఘం భవనంలో నిర్వహించిన సమావేశంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకందారుల కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్‌లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు సర్నాల వెంకన్నయాదవ్, జంగా లక్ష్మణ్‌యాదవ్, బట్టు రమాదేవి, శ్రీనివాస్, కోటయ్య, దారం నాగరాజు, మల్లేష్, వెంకటేశ్వర్లు, నగేష్, రాజారమేష్, సైదయ్య, అంజయ్య, వెంకయ్య, పాపయ్య, సత్యనారాయణ, శ్రీనివాస్, వెంకన్న, జీడయ్యయాదవ్, లింగయ్య, రాములు, శ్రీనివాస్, మహేష్, రామయ్య, రామరాజు, శంకర్, శ్రీనివాస్, ఎల్లయ్య, వెంకట్, నందకిషోర్, వీరస్వామి, చందు, మల్లయ్య పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ బడుగుల లింగయ్య, బాలరాజు యాదవ్